With the best compliments of:—

Kolla Venkata Subbiah,

CUMBUM.

శ్రీరస్తు.

శ్రీలక్ష్మీనృసింహపరబ్రహ్మణేనమః.

సకలవిద్వజ్జనామోదకరంబుగ కంభముగ్రామ నివాసులగు

కాంచి వెంకటసుబ్బారావుచే

రచియింపబడిన

శ్రీయుమామహేశ్వర సంవాదమగు

అన్నదానమాహాత్మ్యము.

ఈగ్రంథము

కంభము తాలూకా రావిపాడు పురనివాసులగు

శ్రీమాన్ తిరుమల

నాగిపురం వేంకటనారసింహాచార్యులవారిచే

శుద్ధప్రతి గావింపబడియె.

కంభముగ్రామ కాపురస్థుడగు

మ శ్రీ. కాశింగి రామేశ్వరము శెట్టిగారి

సంపూర్ణద్రవ్యసహాయముచే

గుంటూరు వాణీముద్రాక్షరశాలలో

కే. వి. కృష్ణారావుచే

ముద్రింపించబడియె.

500 కాపీలు.

1918 సం॥రం॥

పీఠిక.

ఆర్యులారా!

నేను బాల్యంబున నస్మద్దేశికాచార్య ప్రబోధిత దివ్య జ్ఞానమార్గంబుచే మదీయ యిష్టదైవంబగు శ్రీమదహోబిలాంతర్గత శ్రీమజ్జ్యోతిశ్శైల లక్ష్మీనృసింహ కృపాలబ్ధ కవిత్వవిశేషంబు నాకొదవుటచే బ్రథమంబున మహాపతివ్రతాశిరోమణియగు శ్రీ అనసూయమహాదేవి చారిత్రంబును హరికథారూపంబున రచియించియున్నాడ.

తదుపరి యొకమహనీయునిచే నన్నదానంబునకు సరియగు సత్పాత్రలక్షణంబెల్ల వీనులార వినియుండినవాడనై యద్దాని నొకగ్రంథరూపముగా నొనరింప దలంపొదవుటచే "శ్రీయుమామహేశ్వర సంవాదమైయలరుచుండు అన్నదాన మాహాత్మ్యము" అను నామాంకితమొప్పు నీచిన్నిగ్రంథంబును **1899** సంవత్సరంబున రచియించియున్నాడ.

ఈ గ్రంథమును ముద్రితము గావించి వెల్లడిగావించుట కుద్రవ్యలోపంబున నటులనే బడవేసియుండ నామిత్రుండగు మ. రా. రా. శ్రీ. కాళంగి రామేశ్వరము శెట్టిగారు నాయందుగల మిత్రవాత్సల్యంబున ముద్రింపించి ప్రచురించుటకై బూనుకొనిన నేనతిసంతోషాయత్తచిత్తుండనై శుద్ధప్రతిగావించి నాగ్రంథమును నామిత్రునకు నొసంగియున్నాడ.

ఆర్యజనంబులును, చదువరులును నేత్రానందంబుగా నీ గ్రంథంబును గాంచుటలో నెట్టిలోపంబులుమనంబునకు గోచరమైననునాయందలికృపంజేసి మన్నించి సవరణమొనర్చి నామనంబుసంతసిలునటు గావించి నన్ను గౌరవింతురని మిక్కిలి భక్తిపూర్వకంబుగా విన్నపమొనర్చుచున్న వాడను.

ఇట్లు బుధజనవిధేయుడు,

5 అక్టోబరు 1916,
కంభం.

కంచి వెంకటసుబ్బారావు,
గ్రంథకర్త.



ప్రకటన

ఈ గ్రంథమును ముద్రించి ప్రచురించుటకుగాను గల సర్వాధికారములను కంభము గ్రామనివాసుడగు నామిత్రుడైన మహారాజరాజశ్రీ కాళంగి రామేశ్వరము శెట్టిగారికి నిస్సమూలముగా నిచ్చియున్నాడను. కాబట్టి యీగ్రంథమును గోరువారందఱు వారికి వ్రాసి తెప్పించుకొని చూచి యానందవార్ధిఁ దేలవలయునని యెల్లరికిఁ దెల్లపఱచుకున్నాడను.

ఇట్లు సుధీజనమిత్రుడు,

కంచి వెంకటసుబ్బారావు,

గ్రంథకర్త.

5 అక్టోబరు 1916,
కంభం



శ్రీరస్తు.

—♦ శుభమస్తు ♦—

శ్రీ లక్ష్మీనృసింహపరబ్రహ్మణేనమః.

—♦ కందము ♦—

ధరకాళంగ్యన్వయసా
గరశశి రామేశ్వరమను ♦ ఘనుడతిప్రేమన్
సరవిని నీగ్రంథముగొని
బరువడి ముద్రించి ప్రచుర♦ పరచెనుదమునన్

—* గీతము *—

గ్రంథమును వేడ్కదాగొని ♦ ఘనులుబాగడ
చాల బహుమతులొనరించి ♦ సకలదిశల
తనదు సత్కీర్తినిలిపెను ♦ ధవళముగను
అవని నాచంద్రతారార్క ♦ మగుచువెలయ॥

ఆశీర్వాదంతము.

—♦ కందము ♦—

శ్రీకరశుభములనెల్లను
ప్రాకటముగ నొసగిచాల ♦ భావంబలరన్
శ్రీకమలాక్షుడు సదయత
చేకొని రక్షించుగాత ♦ శ్రీమీరంగన్॥

ఇట్లు బుధజనవిధేయుడు,
కంచి వెంకటసుబ్బారావు,
గ్రంథకర్త.

5 అక్టోబరు 1916,
కంభం.



శ్రీరస్తు.

శుభమస్తు.

శ్రీలక్ష్మీనృసింహపరబ్రహ్మణేనమః.

శ్రీ యుమామహేశ్వరసంవాద మను

అన్నదానమాహాత్మ్యము.



శా. శ్రీమీరంగను శైలరాజసుతకున్ ◆ చిత్తంబురంజిల్లఁగన్
వామాంకార్థముసత్కృపన్నొసగిబల్ ◆ వైభోగ్యశ్రీమంతుఁడై
భూమిన్ భక్తజనాళి నెల్లదయచే ◆ పోషించిరక్షించు శ్రీ
కామాక్షీప్రియుఁడైన స్తంభపురశ్రీ ◆ గౌరీశు సేవించెదన్.

క. శ్రీనీలగిరినివాసుని
మానితశుభగాత్రు నిత్యమంగళునినున్
పూనినభక్తిని నికనే
మానకభజియింతుశుభము మహికలుగుటకై. 2

క. భవురాణినిగజవదనుని
ప్రవిమలముగ సుకవిజనుల ◆ భక్తిని నెపుడున్

దవిలియు మద్గురువర్యుల
భువిదలచెద సుజనులలర♦బొంకముతోడన్. 3

వ. ఇట్లు యిష్టదేవతా ప్రార్థనంబొనరించి గురువర్యులకు నమస్కరించి సుకవి జనులగొనియాడి కుకవి నిందయొనర్చి యభ్యుదయపరంపరాభివృద్ధియగునట్లుగా నాయొనర్పంబూని న శ్రీయుమామహేశ్వరసంవాదంబను అన్నదానమాహాత్మ్యం బునకు కథాక్రమంబెట్టిదనిన. 4

క. హరుగని తద్వామార్థము
సరవిగొనిన చంద్రవదన ♦ శర్వాణియు తా
కరమర్థి మ్రొక్కి వేగను
సరగుననడుగంగదొడగె ♦ సంతసమలరన్. 5

వ. ఓ ప్రాణనాథా! ఈధరామండలియందు అన్నిదానంబులకన్న మిన్నయనందగిన శ్రేష్ఠతరంబై యలరునది అన్నదానంబనియును, యాయన్నదానంబుసేయునెడ పాత్రాపాత్రల నెఱింగి శ్రీహరికి ప్రీతిగా నిర్మలమానసుండగుచు, యొసంగిన మనుజుండు శాశ్వతముక్తుండగునని యిదివరకు మీచేవినియున్నదానను కావున యిప్పుడు నాయందలికృపన్ జేసి నేనొనరించు ప్రార్థనంబంగీకరించి యాపవరంబంతయు నెఱింగించి నన్ను కృతార్థురాలిగను జేయుమనుచు నిట్లనియె. 6

క. ధనవంతుండనయంబును
ఘనముగనన్నోదకములు♦ఘనులకొసగితా

మనమలర శాశ్వతంబగు
మనపదమును జేరియు [illegible] కడుముద మొసగగా. 7

వ. కీర్తనీయుండగు వాల్మీకిపవిత్రుండును తనకుసంప్రాప్తం
బగునంతటను [illegible] "[illegible] బీజవత్" అనునార్యోక్తి
[illegible] వైదిక [illegible] ఫలంబు [illegible] కొని ము
[illegible] దాసి [illegible]
[illegible] చిగురువేసి [illegible] శాఖకి శంకరు
నిటునియె. 8

[illegible] ముని [illegible]
[illegible] తాము [illegible]
మునిముని [illegible]
[illegible] వేగ [illegible]. 9

వ. ఓరాంతాము [illegible] యమోఘ [illegible] లెముగా [illegible]
[illegible] యుండలేను. గాన [illegible] ధారాంబునకు
నా [illegible] చెప్పవ [illegible] నాడ కావున
సావధానమున [illegible] రాలవ [illegible] పుమని [illegible] వాసికి భ
[illegible] నియె. 10

[illegible] నామము [illegible] శ్రీరామ [illegible] నామ [illegible]
దానములలో [illegible] మను [illegible]
పలుకు [illegible] రు బుధులెల్ల [illegible] జాక్షి
గానవివరింతు [illegible] వేగ [illegible] మలవదన. 11

వ. ఓపర్వతరాజకుమారీ, గౌరీ, ఈశ్వరాస్థలిలోపల అనంతకోటినామములకెల్ల యున్నతమైయొప్పు తారకనామంబగు శ్రీరామనామంబును దానములకన్నిటికన్న మిన్నయై యొప్పుచున్నట్టి అన్నోదకదానంబును నీరెంటిని పెద్దలగువారందరు ఆశ్రయించియున్నవారుగాపున యేనుతారకనామంబై వెలయుచున్న శ్రీరామమంత్ర రాజంబనుష్ఠింపుచు తన్నామ మాహాత్మ్యంబిదివరకు నీకుబోధించియున్నవాడ,నికన్నోదకదానమాహాత్మ్యంబు నెఱింగింతువినుము॥ 12

గీ॥ ధనముగలవాడుధరణిలో ♦ దాశరథిని
సరగగనలేకఘనపాప ♦ సాగరమున
బడియుదరిజిక్కకనుబహు ♦ భంగులతను
ధనమదాంధతజెడిపోవు ♦ దరుణివినవె. 13

గీ॥ రిక్తుడగువాడుధరతావి ♦ రక్తుడగుచు
అఖిలజగమునుహరిమయ ♦ మనిదలంచి
సతతమునురామనామంబు ♦ సలుపుకొనుచు
ముక్తినొందునుజగతినో♦ముద్దుగుమ్మ. 14

వ. కావున ధనవంతుండగువాడు ధనమదాంధత్వంబువలన జన్మరహితుండుగానేరడు దరిద్రుండు నిర్మలమనస్కుండగుచు హరిపదధ్యానపరవశుండై శక్త్యనుసారం బన్నోదకదానంబొనరించుచు ముక్తుండగును, కాబట్టిరిక్తుడొసంగు నన్నోదకములకు సత్పాత్రలను నెఱింగింతు వినుమిక. 15

క. శతశూద్రవరులకన్నము
సతతంబిడదలచురి క్త ♦ జనుడీయిలలో
యతిభక్తినిహారిప్రీతిగ
నతివరొనొకయనుపనీతు♦నకు నొసగవలెన్. 16

గీ. అనుపనీతశతంబున ♦ కన్నమిడగ
దలచుకొన్నట్టి మనుజుండు ♦ ధరణిలోన
బ్రహ్మచారికిభక్తితో ♦ పరగపిడికె
డన్న మొసగినముక్తుడౌ ♦ నబ్జవదన. 17

క. భువిబ్రహ్మచారిశతమున
కవిరళముగనన్న మొసగు♦యధిపుణ్యభక్తిన్
దవిలి గృహస్థునకిడినను
భవహారుడైవిష్ణుజేరు ♦ భ్రమరసువేణీ. 18

వ. అది యట్లుండేని, బ్రహ్మచారిఋషితర్పణంబుచే ఋషిఋణంబొక్కటియే పాపంగలవాడు, గృహస్థుండగువాడు దేవఋషిపితృతర్పణంబులాచరించి ఆమహానియుల ఋణంబులఁ బాపుకొనుచు సంతానలాభుండై అతిథిపూజాది సత్కర్మంబులాచరించుగాన యిట్టిగృహస్థునకొసగిన యన్నంబువలననరుండుముక్తిం జెందు. 19

సీ. శతగృహస్థులకును ♦ క్షితినన్నమిడవలె
ననుచుదలచినయట్టి ♦ మనుజులెల్ల

సతతంబు శ్రద్ధ [illegible] ♦ సచ్చిదాత్ముండగు
హరికిని ప్రియముగా ♦ సత్వకభక్తి
సంపన్నుడగుచును ♦ సఖియరో యొకరుద్ర
యాజియనంబరగు ♦ యవనిసుమన
కొసగిన కలుషముల్ ♦ యొనరంగ గూలును
నిత్యుడై వెలయును ♦ నెలమిన తను
రుద్రయాజివలన ♦ రూఢిగా ఫల
మోక్షులవచ్చు ననుచు ♦ యొం [illegible]
వేదపఠన జేసి ♦ వెలయును [illegible]
యాతని జెప్ప వలయు ♦ సజ్జనయుః. 20

గీ. పణతిరో యట్టివిప్రుం కు ♦ పతిగృహంబు
జేరగ మనచ్చె నేనియు ♦ చెలియ యతని
పుణ్యము బొగడ శక్యంబె ♦ పుష్పబోణి
అరసి యాప్రము [illegible] ముల ♦ [illegible]. 21

క॥ ఆనందంబును పితరులు
మానుగ బొందెద [illegible] ♦ [illegible]
పూ [illegible] పితామహులును [illegible]
గానము ప్రపితామహులును ♦ [illegible]. 22

క. శతరుద్రయాజి [illegible]
సతతం [illegible] డదలచున [illegible] ♦ సరసు మహారిక
[illegible] శ్రద్ధ [illegible]
[illegible] ప్రస్తున [illegible] ♦ జెలి [illegible] సగడగుణ. 23

గీ. ఆఫలంబు చెప్పనేరను నెవ్వరికైన
వినుము తెలియ వేగ ♦ విధుసువదన
యట్టి పురుషవర్యు ♦ డధిపతికి తొలి
పుణ్యమును దొరుకును ♦ పుష్పబోణి. 24

ఆ. ఎంచ ప్రపన్న ప్రేమమున
దానవయము మొలగుచుండు ♦ ధరణీసురులకున్
చానభుజించె చేసియన్నము
మానక యోగంబులవల్ల ♦ మహిం జీర్ణించున్. 25

క. కాపురుషయాంఫల మెన్నగ
భావమునకు నెక్కదరమె ♦ పద్మదళాక్షీ
శ్రీవనజనాభుకృప చే
పావనుడై పురుషవరుడు ♦ తనము తరించున్. 26

గీ. నతవాన ప్రస్తులకును
అతిథి భక్తిని ♦ సూర్యుంతా శ్రీ
పతికిని ప్రీతిగ భువిని
నారీవర్యా కొసగవలయు ♦ నరికుల వేణీ. 27

గీ. ఆయాశి రాజుదగను గాని
వేయువిధంబులను భక్తి ♦ వెలయగ పతియున్
శ్రీయునరిసను సమముగ
దాయునవసిస్వాబజసేయు ♦ దగువినుమబలా. 28

క. ఈరీతిబూజసేసియు
సారసరిపువదనపతియు ♦ సంతోషమునన్
శ్రీరామునకర్పితముగ
కూరిమితోనొసగవలయు ♦ కోమలిభిక్షన్. 29

వ. అని యిట్లు కృపారసం బొలుకబలికిన భవునకు భవా
నిఇట్లనియె. 30

క. దేవాయతివర్యునకును
యేవిధినన్నంబునిడిన ♦ యీమహీపతియున్
పావనుడై వెలయునో నా
కావిధి నెఱిగింపుదయను ♦ హరిణాంకధరా. 31

వ. అనియడిగిన ప్రియురాలి ప్రియభాషణంబులకలరి ముసి
ముసినగవుతో గిరికుమారింగాంచి యిట్లనియె. 32

క. మునుయిటువలెనన్నెవ్వరు
వనితామణియడుగలేదు ♦ వాత్సల్యమునన్
ననునివడిగినప్రశ్నకు
ఘనముగవినుపింతువినవె ♦ కాంతామణిరో. 33

వ. అని వెండియు. 34

క. అపరమహాంసుకరమున
యోషణతిరో జలమునిడియు ♦ గొనరగభిక్షన్
దాపతిమొసగియుతిరుగను
శ్రీపతికర్పితముయనుచు ♦ చెలిజలమొసగన్. 35

ఉ. చాలగభక్తితో యతికి ♦ చయ్యానవిచ్చిన యన్న నీరముల్
బాలశశాంకఫాలవిను ♦ బల్మరుమేరు గిరీంద్రమైతగుఁ
లోలసునేత్రతజ్జలము ♦ లొప్పనునబ్ధియనంగనీధరఁ
చాలరునీఫలంబునకు ♦ సాటియుజెప్పగనాకవాసులుఁ .36

గీ. పరమహంసశతములకు ♦ పణతియన్న
మొసగదలచెడిమాన్యుడు ♦ నొక్కబ్రహ్మ
విదునకొసగినవేడ్కచే ♦ వెలదియతడు
విష్ణువనవెలసితుదకు దా ♦ విష్ణుజేరు. 37

క. యతికంటె యతడుయంతటి
సతతఫలంబెటులనిచ్చు ♦ చయ్యానయనుచుఁ
హితవుననడిగెదవేమో
యతివరోవివరింతుయతని♦ యగణితమహిమఁ 38

వ. ఓకాంతామణీ ఇట్టి బ్రహ్మవిదుండు గృహస్థునకు దొరుకుట బహుదుర్ఘటంబగు కావున నాగృహపతి తనపురాకృతంబున చేయంబడు పుణ్యఫలంబున నట్టి బ్రహ్మవిదుండు సంప్రాప్తించెనేనిసద్భక్తిచే సాక్షాద్విష్ణుస్వరూపునిగా భావించుచు శ్రద్ధాభక్తిచే పూజించి నిష్కల్మషచిత్తుండై. 39

క. హరిప్రీతిగయాతనికిని
సరసిజదళనేత్రయన్న ♦జలములనీయఁ
ధరభువనచతుర్దశములు
స్థిరమగుసంతోషమునను♦తృప్తింజెందుఁ. 40

క. ఈరీతినిసత్పాత్రల
సారససుమనేత్రిరక్తి ♦ జనులెరిగినవిధిన్ ·
ధారుణిశరణోదకములు
కూరిమితో నొసగముక్తి ♦ గొబ్బునగలుగున్. 41

క. అనిఋషులుసంభ్రమంబునఁగనికిన
వినుసాంద్రపుంబు డ ♦ వేసుకమిరాన్.
జనిభక్తిని పలికిజనద
వనజములకుమ్రొక్కిచాల ♦ వనితనుమించెన్. 42

క. నాసంకల్పాంబు లల్లను
యూశాడిరిచియుం డ ♦ నుయ్యోషకృపచే
భాసురముగగన నునటన్
జేసికృతార్థతను నును ♦ జాదినీశా. 43

క. అనియిట్లుసత్రిగుణ చెప్పి తన
వనితామణిజూచి భక్తిసు ♦ వాత్సల్యమునన్
మనమున సంతసమందుచు
ఘనమగునొకమణిసిసునసగ ♦ కాంతకుబ్రేమన్. 44

గీ. ఇట్లులమణినొసగి ♦ ఋషులకుగూర్చి
అర్ధదేహుడగుచు ♦ హరుడుచాల
సంతసమున తనకు ♦ సభజేసికూర్చుండి
ఋషులబలికెనపుడు ♦ యొలమికృపను. 45

10950